శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం

పశు వైద్య కళాశాల :: గరివిడి – 535 101

## వేలం నోటిసు

లేఖ నెం: A3/002/Auction/2021, తేది : 06.01.2021

శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం, పశు వైద్య కళాశాల , గరివిడి వారి ఆధీనంలో ఉన్న ఈ క్రింది తెలిపిన చెట్లను, Divisional Forest Officer, Viziangaram వారి అనుమతితో Registrar, SVVU, Tirupati వారి ఉత్తర్వుల ప్రకారము ది 20.01.2021 ఉదయం 10.00 గం//లకు వేలం వేయుటకు కమిటి వారు నిర్ణయించినారు.

టేకు –06 ; వేప – 08 ; తొగర –01 ; రెయిన్ చెట్లు-09 –;మొత్తం చెట్లు –24

**వేలం నిబంధనలు:**

1. వేలం పాటలో పాల్గొన దలచినవారు వారి ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు నకలును క్రింది అధికారికి సమర్పించిన తరువాత మాత్రమే రిజిస్టర్ చేసుకొనుటకు మరియూ వేలంపాటలో పాల్గొనుటకు అనుమతించ బడును.
2. వేలం పాటలో పాల్గొన దలచినవారు తమ పేర్లను ది 20.01.2021 ఉదయం 10.00 గంటల లోపు మాత్రమే రిజిస్టర్ చేసుకొనుటకు అనుమతించ బడును.
3. వేలం పాటలో పాల్గొన దలచినవారు ధరావత్తు రు. 10,000/- (అక్షరములా పది వేల రూపాయలు మాత్రమే) చెల్లించి, వారికి సంబందిచిన ధృవీకరణ పత్రములను సమర్పించ వలెను.
4. వేలంలో నెగ్గిన వారు పాట మొత్తంలో ¼ వంతు సొమ్మును వెంటనే చెల్లించి మిగతా సొమ్ము రెండు రోజులలో చెల్లించి పై చెట్లను నరుకుకొని వెళ్ళ వచ్చును.
5. వేలంలో నెగ్గిన వారు పాట మొత్తంలో ¼ వంతు సొమ్మును అదే రోజు చెల్లించని యెడల ఆ వేలంను రద్దు పరచి మళ్లి వేలం నిర్వహించ బడును మరియూ ధరావత్తు మొత్తం కోల్పోవుదురు.
6. వేలం సొమ్ము మొత్తం చెల్లించిన వారు తమ సొంత ఖర్చులతో, చెట్లను వేర్లతో సహా నరుక్కొని వారం రోజుల లోపల తీసుకొని పోవలెను.
7. వేలంలో నెగ్గిన పాట దారులు కాని వారి అనుచరులు కాని కళాశాల ఆవరణలో గల ఆస్తి పాస్తులకు తెలిసిగాని తెలియకగాని ఎటువంటి నష్టము కలుగాచేయరాదు. అట్లు కలిగిన యెడల ఆ నష్టం మొత్తం ను పాటదారుని నుండి వసూలు చేయబడును.
8. వేలంలోని నిబంధనలను మార్పులు ,చేర్పులు చేయుటకు వేలం కమిటి వారికి సర్వ హక్కులు కలవు.
9. వేలంలో పాల్గొన దలచినవారు వేలం వేయు చెట్లను కళాశాల పని దినములలో వచ్చి చూచుకోనవచ్చును.
10. వేలం నిర్వహించుటకు రద్దు పరచుటకు కమిటి వారికి సర్వ హక్కులు కలవు.

6/1/2021

అసోసియేటు డీను

పశు వైద్య కళాశాల :: గరివిడి

6/1 (త్రిప్పుము)